


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




•సంపుటి : 4 •సంచిక : 178 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ ఆదివారం 28 జులై 2024 •పేజీలు : 11 •వెల : 6/-

## టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల



**అక్షరవిజేత హైదరాబాద్ :** టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ కౌన్సెలింగ్‌కు సంబంధించి ఉన్నత విద్యామండలి షెడ్యూల్ విడుదల చేసింది. టీజీ ఎడ్‌సెట్ ద్వారా బీఈడీ కాలేజీల్లో, పీఈసెట్ ద్వారా ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఎడ్‌సెట్, పీఈసెట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 31 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

### ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్..

అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం ఆగస్టు 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ తేదీల్లోనే అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 12 నుంచి 16వ తేదీ మధ్యలో ఎన్‌సీసీ, సీఏపీ, పీహెచ్, స్పోర్ట్స్ అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 21న అర్హత గల అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. 22 నుంచి 23వ తేదీ వరకు అర్హులు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. 24న వెబ్ ఆప్షన్స్‌ను ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 30వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 31 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 31 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

### పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్..

అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం ఆగస్టు 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ తేదీల్లోనే అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 13 నుంచి 14వ తేదీ మధ్యలో ఎన్‌సీసీ, సీఏపీ, పీహెచ్, స్పోర్ట్స్ అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 14న అర్హత గల అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. 16 నుంచి 17వ తేదీ వరకు అర్హులు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. 18న వెబ్ ఆప్షన్స్‌ను ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 20వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 21 నుంచి 24వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 27 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

## సమాచారంపై స్పందనేది





**-సహ చట్టం దరఖాస్తు చేసి 50 రోజులు దాటినా....**

**-ఉలుకు పలుకులేని మండల విద్యాధికారి.**

**అక్షరవిజేత చిగురుమామిడి:** ప్రభుత్వ కార్యాలయాలు,ప్రభుత్వ సంస్థలు,ప్రభుత్వ అధికారుల పాలనలో పారదర్శకతను తీసుకువస్తూ ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెంచడానికి రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేసిన చట్టమే 2005 సమాచార హక్కు చట్టం.భారత పౌరసత్వం కలిగిన భారత పౌరులు ఎవరైనా సహ చట్టం ద్వార నిర్ణిత రుసుము చెల్లించిన వారికి కావలసిన సంబంధిత సమాచారాన్ని,రికార్డులను పరిశీలించ్చవచ్చు లేదా సమాచారాన్ని పొందవచ్చు.సెక్షన్ 7(1)ప్రకారం 30 రోజుల వ్యవధిలో నిబంధనల ప్రకారం అధికారులు వారు అడిగిన సమాచారం అందించాలి.దరఖాస్తు చేసిన తరువాత అధికారులు సమాచారాన్ని ఇవ్వడానికి ఒకటి నుండి పది రోజుల వ్యవధి కూడా పట్టదు.కానీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ కు సంబంధించిన సమాచారం కోసం నవాబుపేట గ్రామానికి చెందిన అయిలపాక సాగర్ అనే వ్యక్తి గత నెల జూను 2వ తారీఖున చిగురుమామిడి మండల కేంద్రంలోని మండల

8



సమాచారం కోసం దరఖాస్తు
(Right Information Act)

## తెలంగాణలోని 13 మంది డీఎస్పీలకు పదోన్నతులు




**అక్షరవిజేత హైదరాబాద్ :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పనిచేస్తున్న డీఎస్పీ లకు అడిషనల్ ఎస్పీలు గా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. సీఐడీ విభాగంలో డీఎస్పీలుగా పనిచేస్తున్న కె శంకర్, డి. ఉపేంద్రా రెడ్డి, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పనిచేస్తున్న బి. ప్రతాప్‌కుమార్, ఎ.విశ్వ ప్రసాద్, ఏసీబీలో డీఎస్పీలుగా పనిచేస్తున్న బి. శ్రీకృష్ణాగౌడ్, డి.కమలాకర్‌రెడ్డికి అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తూ డీజీపీ కార్యాల యంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అంబర్‌పేటలోని పీటీసీలో డీఎస్పీలుగా పనిచేస్తున్న జి.వెంకటేశ్వర బాబు,పిచ్చయ్య, ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్న జె. నర్సయ్య, నిజామాబాద్‌లోని సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న బి. కిషన్‌కు అడిషనల్ ఎస్పీలుగా ప్రమోషన్ కల్పించారు.హైదరాబాద్‌లోని టీజీపీఏ లో ఉన్న ఎండీ.మాజిద్, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డీఎస్పీగా పనిచేస్తున్న జి. బస్వారెడ్డి, సైబరాబాద్ సీఐ సెల్‌లో ఏసీపీ ఉన్న కె.పుల్లయ్యకు అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన అధికారులంతా 15 రోజుల్లో డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని రవిగుప్తా ఆదేశించారు.

## బీర్లు, లిక్కర్ ధరలు భారీగా పెంచబోతున్నారు..! : హరీశ్‌రావు



**అక్షరవిజేత, హైదరాబాద్ :** ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్సైజ్ అంశంపై తీవ్రంగా స్పందించారు. బీర్లు, లిక్కర్ ధరలు రాబోయే రోజుల్లో భారీగా

8

## వరుస దొంగతనాలపై అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన పోలీసులు

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**: ఎస్సై రవీందర్**





**అక్షరవిజేత మహేశ్వరం :** మహేశ్వరం గ్రామంలో పోచమ్మ బస్తి వద్ద వరుసగా జరుగుతున్నటువంటి దొంగతనాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసిన మహేశ్వరం ఎస్సై రవీందర్, ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే పోలీస్ నెంబర్ కి డయల్ చేయాలంటూ చెప్పడంతో పాటు అలాగే గేట్ సౌండ్ లేదా ఇంకా ఏ ఇతర శబ్దాలు వచ్చిన ఒకరికి ఒకరు కాల్ చేసుకుని అప్రమత్తమై దొంగని పట్టుకోలంటూ వాళ్లలో ధైర్యం నిలిపి అలాగే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వనంపల్లి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయానికి పోటెత్తిన వరద..



**అక్షరవిజేత శ్రీశైలం :** శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి భారీగా వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. శనివారం సాయంత్రం నాటికి శ్రీశైలం ప్రాజెక్టుకు 2,97,886 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. జూరాల ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 19,683 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 2,92,861క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 99,736 క్యూసెక్కుల నీరు శ్రీశైలంకు చేరుకుంది.

శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా, ప్రస్తుతం 866.40 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 127.5950 టీఎంసీలు ఉన్నాయి. 53,795 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## జేఎల్ అభ్యర్థులకు కీలక అప్డేట్.. ఆగస్టు 5 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

**అక్షరవిజేత హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల భర్తీకి ప్రక్రియ కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఇటీవలే టీజీపీఎస్సీ జూనియర్ లెక్చరర్ల రాత పరీక్ష ఫలితాలను వెల్లడించింది. ఇక సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు చర్యలు చేపట్టింది టీజీపీఎస్సీ.

సాధారణ అభ్యర్థులను 1:2 రేషియోలో, పీడబ్ల్యూడీ అభ్యర్థులను 1:5 రేషియోలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలిచారు. ఆగస్టు 5వ తేదీ నుంచి సెప్టెంబర్ 11వ తేదీ వరకు ప్రతి




రోజు ఉదయం 10.30 గంటలకు టీజీపీఎస్సీ ప్రధాన కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టనున్నారు.

8

# భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం




**అక్షరవిజేత, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల మన ఊరు పరిధిలోని ఫంక్షన్ హాల్లో లి మనూరు మండల అధ్యక్షులు కే ఈశ్వరప్ప గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం గారు. మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన పథకాలు విశ్వకర్మ యోజన, ఉచిత రేషన్ బియ్యం, వీధిలైట్లు, సిసి రోడ్లు, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద రోడ్లు, ఇవన్నీ పథకాలు కూడా కేంద్రం నుంచి నరేంద్ర మోడీ గారి ద్వారా తెలంగాణకు నిధులు వస్తుంటే కొందరు కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తూ అన్ని మీమే ఇస్తున్నామని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు.ఇవన్నీ సరికాదని సాయిరాం గారు హెచ్చరించారు. ఇప్పటిదాకా తెలంగాణకు వచ్చిన నిధుల్లో దాదాపు 8 లక్షల కోట్ల పైనే నిధులు వచ్చాయని చెప్పారు. వచ్చే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎంపీపీ సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎన్నికలలో తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి పోటీగా అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మనూరు మండల్ ప్రధాన కార్యదర్శులు చాకలి అశోక్ గారు పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద ప్రస్తుత గోదావరి నీటిమట్టం 50.8 వేగంగా పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

**అక్షరవిజేత భూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తాహసిల్దార్ ముజాహిద్, ఎస్ఐ రాజేష్ సూచన.ఎగువ ప్రాంతాల కురుస్తున్న భారీ వర్షాలు వరద నీరు గోదావరిలో వచ్చి చేరుతుంది, దీంతో గోదావరి పెరుగు దిశగా వెళ్తోంది, గోదావరి నేటి సాయంత్రానికి మరో రెండు లేదా మూడు అడుగులు పెరిగే అవకాశం ఉంది.




## కిన్నెరసాని జలకళ

పాల్వంచ కిన్నెరసానికి జలక సంతరించింది, వర్షం కొనసాగితే గేట్లు ఎత్తే అవకాశం ఉంది. గేట్లు ఎత్తితే గోదావరి మరింత పెరిగే అవకాశం ఉంది ముంపు గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే 30 మంది ఎన్టీఆర్ఎఫ్ బృందం మండలానికి వచ్చి ఉన్నారు. ఎలాంటి విపత్తుల్లోనైనా ప్రజల్ని కాపాడేందుకు అధికార బృందం సిద్ధంగా ఉంది. ప్రజలు ఎవరు అధైర్య పడొద్దు అని ధైర్యం చెబుతున్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

**-కార్మికులకు రెయిన్ కోట్లు అందించాలి**

**-బి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



**అక్షరవిజేత నర్సంపేట :** నర్సంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్ మరియు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని బి ఆర్ టి యూజిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. 180 మంది కార్మికులు దళిత బలహీన వర్గాలకు చెందిన కార్మికులు ఉన్నారని నెల జీతం మీదనే ఆధారపడి కుటుంబాలు జీవనం గడుపుతున్నారని ఇలాంటి పరిస్థితులలో నెలల తరబడి వేతనాలు రాక బయట అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల కోసం మున్సిపల్ అధికారులను అడుగుతే ఎస్ టి ఓ కు చెక్కులు రాశామని ప్రభుత్వమే డబ్బులు చెల్లించాలని అంటున్నారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ట్రెజరీ ద్వారా మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఆరు నెలలకు కార్మికులకు ఇచ్చే సబ్బులు, నూనె, గ్లౌజులు, సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమై వర్షాలు తీవ్రంగా పడుతున్నందున కార్మికులకు రైన్ కోట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, అధ్యక్షుడు బొచ్చు భాస్కర్, ఉపాధ్యక్షుడు అలువాల రాజు, దాడువాయి యూనియన్ రాష్ట్ర నాయకులు పెరమాండ్ల రవి, బి ఆర్ టి యు డివిజన్ నాయకులు తడిగొప్పుల రణదీష్ ,రమేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర,తెలంగాణ రాష్ట్ర సరిహద్దు లో రాకపోకలు బంద్

**అక్షరవిజేత భూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండల కేంద్రము లోని ఆంధ్ర,తెలంగాణ రాష్ట్ర సరిహద్దు లోని కొల్లు చెరువు వద్ద రోడ్డు పైకి ఎక్కి ప్రవహిస్తున్న గోదారమ్మ దీంతో కుక్కునూరు,రాజమండ్రి వెల్లె ప్రయాణికులకు అంతరాయం ఏర్పడింది ప్రజలు గమనించి పోలీసులకు సహకారం అందించాలి అని స్థానిక ఎస్ఐ రాజేష్ కోరుతున్నారు. సాయంత్రానికి 3వ ప్రమాద హెచ్చరిక అయిన 53 అడుగులకు గోదావరి చేరుకునే అవకాశం ఉంది.

# కాగజ్ నగర్ లో బీజేపీ కార్గిల్ విజయోత్సవ దివస్ బైక్ ర్యాలీ




**అక్షరవిజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపి అధ్యక్షుడు డా. కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన యువ మోర్చా, ఆర్మీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయోత్సవ దివస్ బైక్ ర్యాలీ నిర్వహించారు.కాగజ్ నగర్లోని పలు చౌరస్తాల గుండా కోసినిలోని అమరవీరులైన సంతోష్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ. భారత సాయుధ బలగాల ధైర్య సాహసాలకు, త్యాగాలకు నివాళులర్పిస్తున్నామన్నారు.

# ఉద్యోగుల భద్రత మన బాధ్యత

**మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి**

**మన ఆరోగ్యం మన చేతుల్లోనే**




**అక్షరవిజేత సిద్దిపేట :** సుడా వైస్ చైర్మన్ & మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి సిద్దిపేట పట్టణంలోని ఇమాం బాద్ రోడ్డు వైపున సుడా సిబ్బంది మొక్కల నాటుతున్న పనులను పరిశీలించారు. ఇమాం బాద్ రోడ్డు డివైడర్ లో మరియు రోడ్డుకు ఇరువైపులా గుంతలు తీసి మొక్కలు నాటించడం జరుగుతుంది. వర్షంలో పని చేస్తున్న సిబ్బందికి వెంటనే రెయిన్ కోట్ లు ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల భద్రత మన బాధ్యత అన్నారు. అనంతరం ఆరోగ్య సిద్దిపేట ను తయారు చేయాలన్న మంచి సంకల్పం తో రన్నర్స్ అసోసియేషన్ వారు తేది: 28 తారీకు-07నేల రోజున రంగనాయక సాగర్ వద్ద నిర్వహిస్తున్న హాఫ్ మారాథన్ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. చెత్త,కవర్,పేపర్ వంటివి లేకుండా శుభ్రం చేయాలని సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత ని ఆదేశించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. 21 కిలో మీటర్లు రన్నింగ్ 5 గంటలకు , 10 కిలో మీటర్లు 5:30 నిమిషాలకు మరియు 5 కిలో మీటర్లు 6 గంటలకు నిర్వహిస్తున్న హాఫ్ మారథాన్ లో పట్టణ ప్రజలు సైతం పాల్గొని విజయవంతం చేసి తమ ఆరోగ్యాన్ని సైతం మెరుగు పరుచుకొవాలన్నరు. కార్యక్రమంలో వనిత (సానిటరీ ఇన్స్పెక్టర్) తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**అక్షరవిజేత చొప్పదండి:** చొప్పదండి మండలంలోని మంగళపెల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో గత తొమ్మిది సంవత్స రాలుగా విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడు బిజిలి కనకయ్య బదిలీపై రాగంపేట గ్రామానికి వెళుతున్న సందర్భంగా గ్రామ పెద్దలు పిల్లల తల్లిదండ్రులు కనకయ్యను ఘనంగా సన్మానించారు.ఇట్టి వేడుకలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డితాజా మాజీ ఎంపిటిసి వెల్మ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పెద్దెల్లి సురేష్,, ఉపాధ్యాయుడు బైరి జనార్దన్ స్వామి,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పెద్దిల్లి ప్రభాకర్, గ్రామ కారోబార్ పెద్దిలి రమేష్,,బడుగు గంగయ్య ,బడుగు లత, విద్యార్థిని,విద్యార్థులు,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నివారణ చర్యలు తీసుకోవాలి

**అక్షరవిజేత సిద్దిపేట :** నారాయణరావుపేట మండలంలోని గ్రామాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువైందని నివారణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు భాస్కర్ కోరారు. శనివారం టిఆర్ఎస్ వి నాయకులతో కలిసి ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కుక్కల బెడదతో పాటు సీజనల్ వ్యాధులు రాకుండా దోమల నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



# వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎంపిడిఓ జమలా రెడ్డి

**-అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు**

**-రాజకీయాలకు అతీతంగా నాయకులు,యువకులు సహాయ కార్యక్రమాలు చేపట్టాలి**

**అక్షరవిజేత భూర్గంపహడ్ ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని గోదావరి పరివాహక ముంపునకు గురయ్యే ప్రాంతాలను మండల ఎంపిడిఓజమాల్ రెడ్డి, సారపాక ఇఓ మహేశ్ పరిశీలించారు .ప్రజలు అప్రమత్తంగా వుండాలని పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు .స్థానిక అఖిలపక్ష నాయకులు ,యువకులు ఇటువంటి ఆపత్కాలంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాలు చేపట్టాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే క్రితం వచ్చిన వరదల్లో సారపాక ఇఓ మహేష్ ముందస్తు చర్యలు చేపట్టి ఎటువంటి ప్రాణహాని జరగకుండా చర్యలు తీసుకున్నారని అలాగే ఇప్పుడు కూడా ముందుండి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఓ మహేష్, మారం వెంకటేశ్వరరెడ్డి, పులపెల్లి సుధాకరరెడ్డి,కర్రి రాజేంద్రప్రసాద్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలలో మహిళల రక్షణకు అవగాహన కార్యక్రమం






**అక్షర విజేత సిద్దిపేట :** వెల్కటూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు , సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట షీటీమ్ బృందం. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి, అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు. ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా శనివారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రమేష్, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ గురించి తగు సూచనలు సలహాలు

**-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**



**అక్షరవిజేత సిద్దిపేట :** సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సిద్దిపేట పట్టణంలో ఉన్న ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రదేశాలను మరియు ట్రాఫిక్ పాయింట్లను ట్రాఫిక్ సిగ్నల్స్ ను సిద్దిపేటలో ఉన్న మెయిన్ చౌరస్తాలు బిజెఆర్,న్యూ బస్టాండ్, ఓల్డ్ బస్టాండ్, రైతు బజార్, సుభాష్ రోడ్, గాంధీ రోడ్, విక్టరీ,ముస్తాబాద్ ఎక్స్ రోడ్, కాంచిట్ చౌరస్తా, సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా, నాగదేవత టెంపుల్ చౌరస్తా, ఎల్లమ్మ టెంపుల్ చౌరస్తా, వేములవాడ కమాన్, రంగీలా దాబా, నర్సాపూర్ ఎక్స్ రోడ్, రంగదాంపల్లి ఎక్స్ రోడ్, ఎన్సాన్ పల్లి చౌరస్తా, తదితర ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్ పాయింట్లు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ట్రాఫిక్ నియంత్రణ గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలో వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు, వాహనదారులు, వ్యాపారస్తులు, పుర ప్రముఖులు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు మరియు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ప్రతిరోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ ఉమేష్, మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల స్వాగత కార్యక్రమం

**-విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**-ఎస్ఐ జి.అనూష**




**అక్షరవిజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సెకండ్ ఇయర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి ఎస్సై .జి అనూష మాట్లాడుతూ చిన్నతనం నుండి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తులో మంచి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, పట్టుదలతో కష్టపడి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ అమ్మిరి శెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య మంచి విజయాలు సాధించడానికి కృషి చేస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం మెమోంటోలు ఇవ్వడం జరిగింది. తర్వాత విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్ వెంగల హరిప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం స్వప్న,జగన్ ,ఆంజనేయులు ,రాజేశం, సతీష్ ,అనూష, మౌనిక, రేఖ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి

**-కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం**

**-నేటి యువత కాలం ను ఆదర్శంగా తీసుకోవాలి**



**అక్షరవిజేత కోదాడ :** భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని పలువురు కోదాడ పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా విజయీభవ ట్రస్ట్, స్వర్ణ భారతి ట్రస్ట్, ఇరుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణం లోని గాంధీ పార్క్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞుడు అని రాష్ట్రపతిగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకుని ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలామ్ అని అన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి. శ్రీనివాసరావు, ఇరుకుళ్ల ఫౌండేషన్ అధ్యక్షులు ఇరుకుళ్ల.చెన్నకేశవరావు,యాద. సుధాకర్,పుల్లకాండం. సాంబశివరావు, గుడుగుంట్ల. సాయి,పైడిమర్రి. రామారావు, జగనీ ప్రసాద్, రాయపూడి. వెంకటనారాయణ,వెంపటి వెంకటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత

**- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



**అక్షరవిజేత జనగామ ప్రతినిధి :** శనివారం రోజున జనగామ, జిల్లా లింగాల ఘనపురం మండలం కళ్లెం గ్రామ పంచాయతీ పరిధిలో గల టెక్స్ టైల్ పార్కుల్లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జనగామ జిల్లాఅదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ కూడా ప్రతి ఒక్కరు బాధ్యత అని చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం వల్లే వర్షాలు విరివిగా కురుస్తాయని, దీంతో భూగర్భ జలాలు కూడా పెరిగి రైతులు పంటలు పండించుకోవడానికి నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్ప, ఉద్యాన వన శాఖ అధికారిణి కెఆర్. లత, సంబంధిత అధికారులు మరియు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మహిషాసుర మర్ధిని అమ్మవారి జాతర

- అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు
- నేత్ర పర్వంగా కొనసాగిన జాతర



**అక్షరవిజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో శ్రీ మహిషాసుర మర్ధిని ( పార్వతి దేవి )అమ్మవారి జాతర మహెూత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం మహిషాసుర మర్ధిని అమ్మవారిని దర్శించుకున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బీవీ రావు పంతులు మాట్లాడుతూ పురాతన దేవాలయం మహిషాసుర మర్ధిని అమ్మవారి ఆలయం దాదాపు 500 సంవత్స రాల పూర్వం బెజగామలో వెలిసిన అమ్మవారు కొలిచిన వారికి కొంగుబంగారంగా విరాజిల్లు తుంది భారతదేశంలో మొదటి ఆలయం మహిషాసుర అమ్మవారి దేవాలయం కర్ణాటక రాష్ట్రం మైసూరులో రెండవ దేవాలయం తెలంగాణ రాష్ట్రం లోని గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో కొలువైందని గతంలో కాకతీయ మహారాజులు పాలించిన సమయంలో మహిషాసుర మర్ధిని అమ్మవారి ఆలయం నిర్మించారనిఇటీవల ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని ఇంకా ఆలయ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు నెరవేరుతయని ప్రజల విశ్వాసం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పురోహితులు వెంకటేశం శర్మ,అశోక్ శర్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామ నామమే శాశ్వతం లిఖించి తరించండి

-అద్దాల మందిరం వద్ద శ్రీరామునికి అభిషేకాలు నిర్వహించిన
- సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు



**అక్షరవిజేత గజ్వేల్ :** ఆషాఢ మాస శనివారం సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో లక్షలాది భక్తులు లిఖించినటువంటి రామ నామాలతో అద్దాల మందిరంలో కొలువైన సీతారాములకు లిఖిత రామ నామాలతో ప్రత్యేకంగా అభిషేకిం చారు. సంస్థ అధ్యక్షులు భక్తిరత్న రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయి. అలాంటి నామాన్ని ప్రతి ఒక్కరు లిఖించాల న్నారు. యువతీ, యువకులు, వృద్దులు చదువు రాని వారు సైతం కోట్లాది సంఖ్యలో రామ నామాన్ని లిఖించి తరిస్తున్నారన్నారు. చివరికి తోడుండేది రామ నామం అక్కటే అన్నారు.
రాముడు ధర్మానికి ప్రతిరూపం, రామరాజ్యం సంక్షేమానికి ప్రతిబింబం, రామనామం వేదాల సారం, రామ తత్వమే మానవత్వం అన్నారు. రామకోటి వ్రాయాలనే వారికి రామకోటి పుస్తకాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

# పూరిగుడిసె పై విరిగిపడ్డ చెట్టు

-సొంత ఖర్చులతో కట్ చేయించిన ఆకుల సురేష్



**అక్షరవిజేత,చొప్పదండి:** చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో గత వారం రోజులుగా వర్షాలు కురవడంతో బూత్కూరి లక్ష్మి నివసిస్తున్న పూరి గుడిసె పైన చెట్టు విరిగి పడడంతో పూర్తిగా గుడిసె కూలిపోవడం జరిగింది విషయం తెలుసుకొని గ్రామ మాజీ రెండో వార్డ్ మెంబర్ ఆకుల సురేష్ వచ్చి అధికారులతో మాట్లాడి గుడిసె పైన విరిగిపడి ఉన్న చెట్టును తన సొంత ఖర్చులతో కట్ చేయించి తొలగించారు ఆ కుటుంబానికి గవర్నమెంట్ నుంచి ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పడం జరిగింది విషయం తెలవగానే వెంటనే వచ్చినందుకు ఆకుల సురేష్ కు ఆ కుటుంబం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఆ ఎమ్మెల్యేలు నాస్తికులు

- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



**అక్షరవిజేత, కరీంనగర్:** కాళేశ్వరం ఆలయంలోకి డ్రెస్ కోడ్ లేకుండా పూజలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా నాస్తికులేనని బండి సంజయ్ అన్నారు. సనాతన ధర్మానికి విరుద్ధంగా వెళ్లడం సరైన చర్య కాదని అన్నారు. శ్రీ కాళేశ్వర, ముక్తేశ్వర ఆలయంలోకి వెళ్లిన ఎమ్మెల్యేలు సాంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరించిన బిఆర్ఎస్ నాయకులంతా క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు.
తెలంగాణ ప్రభుత్వం మర్చంట్ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అధిక వడ్డీలు చెల్లిస్తూ వేల కోట్ల అప్పులు చేస్తుందని దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంపై మరింత భారం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మర్చంట్ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకోవడం లేదని చెప్తారా అంటూ ఆయన ప్రశ్నించారు.
తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ఒకటై బిజెపిని బద్నాం చేస్తున్నారని, రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతం అవుతుందన్న భయంతోనే ఈ విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి మూర?ంగా వ్యవహరించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు తప్పుడు ప్రచారం చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. కెసిఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని రాష్ట్ర అభివృద్ధి కోసం ఆరోపణలు, విమర్శలు చేస్తూ కాలం వెళ్లదియడం మాని కలిసి పని చేసుకుంటేనే బాగుంటుందని ఆయన అన్నారు. కేంద్రం తెలంగాణకు ఎలాంటి నిధులు ఇవ్వలేదని చేస్తున్నదంతా తప్పుడు ప్రచారమేనని, పదేళ్లలో రూ. 10 లక్షల కోట్లు కేంద్రం తెలంగాణకు ఇచ్చిందన్నారు. వివిధ పథకాల పేరిట మంజూరు చేసిన ఈ నిధుల వివరాలన్ని ఉన్నాయన్నారు. విభజన చట్టం ప్రకారం ఎన్టిపిసి లో విద్యుత్ ఉత్పత్తికి శ్రీకారం చుట్టడంతో పాటు రామగుండం ఎరువుల కర్మాగారానికి నిధులు కేటాయించిందన్న విషయం గుర్తు పెట్టుకోవాలని బండి సంజయ్ సూచించారు. ఆర్ఓబీల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తన వాట ఇవ్వకున్నా కూడా కేంద్రం నుండి వంద శాతం నిధులు కేటాయించిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లను మార్చి రాష్ట్ర ప్రభుత్వం తానిచ్చిన నిధులనీ చెప్పుకుంటుందని, అయితే కేంద్రం నిధులతో చేపట్టి ప్రతి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాల్సిందేనని స్పష్టం చేశారు. వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన నీతి అభియోగ్ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కాకపోవడం సరికాదన్నారు. సమావేశానికి హాజరై రాష్ట్ర అవసరాల గురించి అడిగినట్లయితే బాగుండేది అని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఆరు గ్యారంటీల స్కీములకు నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, రాణి రుద్రమదేవి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తోడుపునురి మంజుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**అక్షరవిజేత కోదాడ :** వాసవి వనిత క్లబ్ కోదాడ ఆధ్వర్యములో జిల్లా 104 ఏ గవర్నర్ రాచర్ల కమలాకర్ అఫిషియల్ విసిట్ లో భాగంగా ఈరోజు కోదాడ ని సందర్శించి వనిత క్లబ్ కోదాడ అధ్యక్షురాలు తోడుపునురి మంజుల నేతృత్వంలో నిర్దేశించిన కార్యక్రమాలు అన్నింటిలో పాల్గొని సంతృప్తిని వ్యక్తం చేయటం జరిగింది. ఈరోజు అధ్యక్షురాలు మంజుల పుట్టినరోజు కూడా కలిసి రావటంతో అందరు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసి కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు.మొదటగా ముకుందాపురంలో గల ఇందిరా వృధాశ్రమముని సందర్శించి అక్కడ వున్న వృద్దులకు, అనాధలకు అన్నదానం మహిళలకు చీరలు పంపిణి చేయటం జరిగింది. అనంతరం ఆజాద్ నగర్ లో వున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు టిఫిన్ బాక్స్ లు, కంపాస్ బాక్స్ లు, నోట్ పుస్తకాలు, పళ్ళు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తదుపరి ఉత్తమ్ పద్మావతి నగర్ లో వున్న మునిసిపల్ అర్బన్ పార్క్ లో పూల మొక్కలు, పండ్లమొక్కలు నాటడం జరిగింది. అనంతరం స్ఫూర్తి కిట్టి, వాసవి వనిత క్లబ్ కోదాడ కలిపి ఒక పేద విద్యార్థికి చదువు నిమిత్తం 5102 రూపాయలు నగదు సహాయం చేసి బీద విద్యార్థిని ప్రోత్సహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తోడుపునురి మంజుల, కార్యదర్శి వెంపటి నాగలక్ష్మి, కోశాధికారి వంగవీటి సుజాత, జిల్లా గవర్నర్ రాచర్ల కమలాకర్, జిల్లా కార్యదర్శి పబ్బతి వేణుమాధవ్, జిల్లా కోశాధికారి కలకోట లక్ష్మయ్య,





ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవీటి గురుమూర్తి, ఐపీసీ పబ్బా గీత, ఐపీసీ గారినే శ్రీనివాసరావు, ఐపీసీ చల్లా విజయశేకర్, డిఐ యాదా రాణి, డిఐ జగిని ప్రసాద్, రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీనరసయ్య, జోన్ చైర్మన్ ఇమ్మడి సతీష్ బాబు, ఆర్ఎస్ పైడిమర్రి సతీష్, వంగవీటి నాగరాజు, గుండా ప్రవీణ్, ఓరుగంటి సత్యనారాయణ, వనిత క్లబ్ వైస్ ప్రెసిడెంట్ చీదెళ్ల కవిత, తోడుపునురి కృష్ణమూర్తి, హనుమాయమ్మ, మిట్టపల్లి హైమావతి, సుస్మిత, తోడుపునురి నీరజ, ఆంజనేయులు, బవిరిశెట్టి హరిశంకర్, సుజాత, వేమూరి శ్రీనివాసరావు, నిర్మల, వంగవీటి రమేష్, బిక్కుమళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడికి మట్టా దయానంద్ కన్నీటి వీడ్కోలు

**అక్షరవిజేత తల్లాడ:**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరులు జక్కంపూడి కృష్ణమూర్తి శనివారం తెల్లవారుజామున మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కృష్ణమూర్తి భారతీవదేహాన్ని సందర్శించి కొలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని జక్కంపూడి పాడే మోసి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గాంధీ సెంటర్ వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**-కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి చిన్నచూపు**

**-తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,**

**పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి అన్యాయం చేశారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజు శేఖర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగిందని ఆరోపిస్తూ గాంధీ సెంటర్ వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్టానికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ తరఫున 8 మంది ఎంపీలు,8 మంది ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసినప్పటికీ బిజెపి నాయకులు బడ్జెట్ పై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ కొత్తగా



ఏర్పడిన రాష్ట్రమని చిన్నచూపు చూడటం సరికాదు అన్నారు. ప్రజలకు న్యాయం చేస్తారని ఆలోచించి ఎంపీలను,ఎమ్మెల్యేలను ఇచ్చిన కూడా తెలంగాణను బడ్జెట్లో మాత్రం చిన్నచూపు చూడటం తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసినట్టే అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మొదటినుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని అన్నారు. ప్రధాని మోడీ ఏపీ,బీహార్ సీఎంలకు భయపడి అధిక నిధులు కేటాయించి తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని,రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు.తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిన పార్లమెంట్ లో మాట్లాడని బిజెపి పార్టీకి ఎంపీలు, ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వంపై అన్ని రాజకీయ పార్టీలు పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల క్షేత్ర పర్యటన

**-వరిసాగు పై అవగాహన**



**అక్షరవిజేత,చొప్పదండి:** చొప్పదండి మండలంలోని రేవెల్లి పాఠశాల విద్యార్థులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అమరేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.భూమి సేద్యం చేయు విధానం, వరి నాటు,కలుపుతీయుట,వరి కోత, తూర్పార పట్టడం పై విద్యార్థులకు రైతుల ద్వారా అవగాహన కల్పించారు. వరి ఏపుగా ఎదిగేందుకై వాడే సేంద్రియ-రసాయన ఎరువులు, తెగుళ్ల నివారణకై వాడే క్రిమి సంహారక మందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముల్కల కుమార్ మాట్లాడుతూ నెలలో ప్రతి నాలుగవ శనివారం నిర్వహించే నో బ్యాగ్ డే లో భాగంగా విద్యార్థులను వ్యవసాయ క్షేత్రానికి తీసుకొచ్చి అవగాహన కల్పించామన్నారు.అలాగే సాంప్రదాయ వ్యవసాయానికి భిన్నంగా ఆధునిక వ్యవసాయంలో యంత్రాలు, యంత్ర పరికరాలు, కృత్రిమ ఎరువులు, రసాయనాలు, క్రిమిసంహారక మందుల వాడకం విరివిగా పెరిగిందన్నారు. రైతులపై వ్యవసాయ వ్యయ బారాన్ని తగ్గించేందుకై వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటిస్తూ,రైతు భరోసా,రుణమాఫీ, వ్యవసాయానికి ఉచిత కరెంటు వంటి స్కీములను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు.ఇంకా వ్యవసాయ ఇన్ పుట్స్ సమకూర్చుకునేందుకై బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి క్రాప్ లోన్అందించి వడ్డీ వ్యాపారుల నుండి రైతులకు విముక్తి కల్పిస్తున్నాయన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తూ 142 కోట్ల మంది ప్రజల ఆకలిని తీరుస్తూ ఆహార భద్రతకల్పిస్తున్న రైతన్నకు మరిన్ని రాయితీలను కల్పించి ప్రభుత్వాలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమ ంలో హెచ్ ఎం ఆనందం, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, సుమలత,రోజా రాణి,పద్మ, రైతులు అశోక్ రెడ్డి,అంజయ్య, శిరీష,అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిత్రుడి పార్ధీవదేహాన్ని చూసి కన్నీరుగా విలపించిన మంత్రి తుమ్మల

**- అసెంబ్లీ నుండి హుటాహుటీనా తరలివచ్చిన మంత్రి తుమ్మల..**

**- జక్కంపూడి కృష్ణమూర్తికి నివాళి అర్పించిన నాయకులు, ప్రజలు**



**అక్షరవిజేత తల్లాడ:** విగతజీవిగా ఉన్న తన ఆప్తమిత్రుడి పార్ధీవాదేహాన్ని చూసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఇదే చివరి చూపు అని, ఇక చూసే అవకాశం లేనందునా మంత్రి కళ్ల వెంట నీళ్లు ఆగలేదు. తన మిత్రుడిని కోల్పోయానని విషయం తెలుసుకున్న మంత్రి అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నప్పటికీ స్నేహం కోసం హుటాహుటినా హైదరాబాదు నుండి తరలివచ్చారు. ఈ ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం తెల్లజాలవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల ఆయనను చూసేందుకు అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పటికీ హుటాహుటిన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి మంత్రి పూలమాలలు వేసి కంటతడి పెట్టారు. కుటుంబ సభ్యులకు భుజం తట్టి ధైర్యం కల్పించారు. అనంతరం జక్కంపూడి కృష్ణమూర్తి అంతిమయాత్రలో మంత్రి పాల్గొన్నారు. కృష్ణమూర్తి మృతదేహాన్ని చూసేందుకు తల్లాడ మండలంతో పాటు జిల్లా నుండి వివిధ ప్రాంతాల నాయకులు భారీగా తరలివచ్చారు. స్థానిక ప్రజలతోపాటు వివిధ గ్రామాల నుండి ఆయన అభిమానులు కడసారి చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 12 మందికి రూ.8000 వేల రూపాయలు జరిమానా

**అక్షరవిజేత సిద్దిపేట :** వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, మరియు ఎస్ఐలు సిబ్బందితో కలిసి గత నెల రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో మరియు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 12, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 12 మందికి ? 8000/-వేల రూపాయల జరిమాన విధించారు

ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న పంచాయతీ సెక్రెటరీ

**-తొర్రూర్ పోలీస్ స్టేషన్ హౌస్ (ఎస్ హెచ్ ఓ) కూచిపూడి జగదీష్**





**అక్షరవిజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి :** ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో జరిగింది. తొర్రూరు పట్టణానికి చెందిన పేర్ల వెంకన్న తండ్రి పేరు చిన్న బిక్షం 32 సంవత్సరాలు వయస్సు దంతాలపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ గత సంవత్సరం నర నుండి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తనతో పని చేసే వాళ్లందరికీ పర్మనెంట్ అయి వెంకన్నకు ఉద్యోగం పర్మినెంట్ కాలేదని బాధతో ముభావంగా ఉంటూ శనివారం రోజున ఉదయం 11:30 గంటలకు తన ఇంటి నుండి బయలుదేరి వెళ్లి కంటాయిపాలెం రోడ్డులో గల వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అని మృతుని భార్య పేర్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

# కిరణా షాపును ఓపెన్ చేసిన తోటకూరి శ్రీనివాస్



**అక్షర విజేత : పెద్ద వంగర, మహబూబాబాద్ ప్రతినిది :** శనివారం అవుతాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మయూరి కిరణం షాపును ఓపెన్ చేయడం జరిగింది ఇందులో భాగంగా మండల మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎండి హెూలీమియా, షరీఫ్, శాలివాహన సంఘం అధ్యక్షుడు పాలబిందెల సంపత్ ఉపాధ్యక్షుడు పగిడిపాల గోపాల్, కార్మిక సంఘం అధ్యక్షుడు కాసోజ్ నరసింహ చరీ,పద్మశాలిసంఘం మండల ఉపాధ్యక్షుడు వేముల వెంకటాద్ర, సలిడెంది వేరేష్,కమ్మగాని సత్తయ్య,సంగని బుజ్జి రాములు,సాయి మల్లు,పగిడిపాల హరీష్,గాదె రాజు వెంకటేష్,మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జక్కంపూడికి కాపా సుధాకర్ నివాళి



**అక్షరవిజేత తల్లాడ:** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి మరణించగా భౌతిక కాయాన్నికి పూలమాలలు వేసి తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ జక్కంపూడి కృష్ణమూర్తి చనిపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఆయన ఉన్నన్ని రోజులు అందరితో కలిసి మెలిసి ఉన్నారని, వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటికి కిరణ్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, దశరథ్ నాయక్, తాటి నరసింహారావు, దుగ్గిదేవర్ రవీందర్, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి బోనాలు



**అక్షరవిజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల కేంద్రంలోని గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లికి స్థానిక మహిళా భక్తులు శనివారం అంగరంగ వైభవంగా అధికసంఖ్య లో పాల్గొని బోనాలు చెల్లించారు. యువకులు విచిత్ర వేషాలతో అమ్మవారి ఆలయం చెంతకు చేరి ఆ తల్లికి నీళ్లు పోసి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ప్రజ్ఞా స్కూల్ ప్రిన్సిపాల్ ఎం శ్యామ్ మాట్లాడుతూ అమ్మవారికి బోనాలు చెల్లించటం ఇది ఒక సాంప్రదాయంగా వస్తున్న ఆచారం అని ఆ తల్లి దీవెనలు ఉంటే గ్రామము శాంతియుతంగా ఉంటుందని ఆయన తెలిపారు. మహిళా భక్తులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ రాజు జన్మదిన వేడుకలు





**అక్షరవిజేత గజ్వేల్ :** జగదేవ పూర్ : గ్రామ అభివృద్ధి సంక్షేమంతో పాటు, ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తున్న శ్రామికుడు జన హృదయ నేత ధర్మారం గ్రామ సర్పంచ్,కొరవి కృష్ణ స్వామి జిల్లా అధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు పేర్కొన్నారు. శనివారం ఆయన జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు రతన్, దాసు పరమేశ్వర్, రాము, అనిల్, రాము, వినోద్. తదితరులు ఉన్నారు.

### కేంద్ర ప్రభుత్వ తపాలా పథకాలను

## పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ



**అక్షర విజేత హైదరాబాద్ ప్రతినిధి :** శనివారం రోజున కవాడిగూడ డివిజన్ జ్యోతినగర్ కమ్యూనిటీ హాల్ లో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజలముంగిట్ట తపాల సేవలు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినదిఈ కార్ర్యక్రమానికి ముఖ్య అతిథిగా కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ రచన శ్రీ పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో కార్పొరేటర్ రచన శ్రీ మాట్లాడుతూ మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ మన పేద ప్రజలకొరకు ఎన్నో రకాల పథకాల ప్రారంభించినారు ముఖ్యంగా మహిళలకు సుకన్య సమృద్ధి యోజన జాతీయ పొదుపు పథకం పెన్షన్ స్కీమ్ గ్రూప్ ఆక్సిడెంట్ పాలసీ , కిసాన్ వికాస్ పత్రం పబ్లిక్ ప్రొడెంట్ ఫండ్, మంత్లీ ఇన్కమ్ పథకం రికవరీ డిపాజిట్ లాంటి పథకాలు ఆధార్ ఎన్రోల్మెంట్రపుతి కేంద్ర ప్రభుత్వం పథకాలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఏ ఎస్ పి శిల్ప మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు ఉద్దేశం తో పెద ప్రజల కు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఉద్దేశం తో ఈ లాంటి చేపడుతున్నాం అని పెద మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని అప్ప లాంటి స్వచ్ఛంద సంస్థల సహకారం మరియు అంగని వాడి కార్యకర్తల సహకారం ఎంతైనా అవసరం అన్నారు అనంతరం అతి చిన్న వయసులో ప్రజాసేవకు తమవంతు కృషి చేస్తున్న రచన శ్రీ కి తపాల ఉన్నత అధికారి శిల్ప చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగిన ఈ రోజు కార్యక్రమం లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం వలన 42మంది నూతన ఖాతా తీసుకోవడం జరిగింది మరియు ఇన్సూరెన్ పాలసీ 28 మెంబర్స్ ఆధార్ ఎన్రోల్మెంట్ 58మెంబర్ పోస్టల్ ఇన్స్యూరెన్స్ సుకన్య మాఘమాసం యోజన 16 మెంబర్ సద్వినియోగం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అప్ప ప్రతినిధులు బొట్టు రమేష్ ముస్తాల లావణ్య శ్రావణీ హిమాయత్ నగర్ హెడ్ పోస్ట్ మాన్ సురేష్ గౌడ్ అరుణ్ గౌడ్ స్థానిక జ్యోతి నగర్ ప్రెసిడెంట్ రాజు సెక్రటరీ రావిచరి అంగన్వాడీ టీచర్ నరసమ్మ మరియుస్థానిక పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు కార్యక్రమానంతరం ఇటువంటి మంచి మంచి కార్యక్రమాలు చేపడుతున్న అప్ప సంస్థను మరియు సంస్థ ప్రతినిధులను పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు సహకార సచ్చందా సంఘాల మహిళలు అభినందించడం జరిగింది.



## ఊరు పుట్టుకను చెప్పే చిహ్నం బొడ్రాయి అందెల

### -మామిడిపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవంలో అందెల శ్రీరాములు యాదవ్



**అక్షరవిజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మామిడిపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు, బొడ్రాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి , మీర్పేట్ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్, మద్ది ధర్మారెడ్డి, గురుజన్ గణేష్ గౌడ్, ఎండి నయీమ్, రంగనాథ్, గుజ్జుల పద్మారావు, లొద్దిల కృష్ణ, మద్ది జనాత్ రెడ్డి, మద్ది జైపాల్ రెడ్డి, ఆదిల్ల పురుషోత్తం, గోపాల్ యాదవ్, చంద్రయ్య యాదవ్, బాబు యాదవ్, బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రాఘవేందర్ ముదిరాజ్, నిఖిల్ సింగ్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డ్రైవర్ మనోహర్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.ఎస్.ఆర్



**అక్షరవిజేత చిగురుమామిడి :** కరీంనగర్ వన్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తున్న చిట్యాల మనోహర్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో శనివారం గునుకులపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని అరకాలపల్లిలో మృతుని కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. మనోహర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

ఈ సందర్భంగా బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు వృక్ష ప్రదాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మనోహర్ రెడ్డి ఆర్టీసీ డ్రైవర్ గా వృత్తిపట్ల ఎంతో నిబద్ధతతో పని చేస్తూ డ్రైవర్ గా తన డ్యూటీని సక్రమంగా నిర్వహించేవాడని, ఉద్యోగ రీత్యా ఉమ్మడి జిల్లాల్లో ఏ డిపో కు ట్రాన్స్ఫర్ చేసినా పనిచేసిన చోట మంచి గుర్తింపు తెచ్చుకునే వాడని, ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యాలకు చేర్చే వాడని, ఆర్టీసీకి కూడా నష్టం కలగకుండా చూస్తూ తన వృత్తిని ఎంతో నైపుణ్యతతో, నమ్మకంతో చేసేవాడని అలాంటి వ్యక్తి అదే ఆర్టీసీ డిపోలో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ప్రాణాలు పోగొట్టుకోవడం అత్యంత బాధాకరమని, ఆయన మరణం వారి కుటుంబానికి ఎంతో తీరనిలోటని ఆయన కుటుంబాన్ని ఆర్టీసీ యాజమాన్యం ఆదుకోవాలని, కుటుంబం లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇవ్వాలని, సంస్థ నుండి ఆయనకు రావలసిన అన్ని రకాల బెన్ ఫిట్స్ అందించేందుకు ఆర్టీసీ సంస్థతో, మాట్లాడుతానని తెలిపారు .మనోహర్ రెడ్డి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు . వీరి వెంట, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోలోజు సంతోష్, రైతు సంఘం నాయకులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, అనిల్, కిరణ్, వంశీ, మోహన్ రెడ్డి, సాయి పరామర్శించిన వారిలో తదితరులు ఉన్నారు.

# కాటమయ్య బోనాల ఉత్సవాలలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్



**అక్షరవిజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో కాటమయ్య బోనాల సందర్భంగా ఘట్టాలు మరియు బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి , స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునిత శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, సాకార బ్యాంకు డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, తోట ప్రతాపరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మర్రి అంజి రెడ్డి, పాలుబాయ్ లక్ష్మణ్, పాలుబాయ్ అశోక్, నిమ్మల రవికాంత్ గౌడ్, రమేష్ గౌడ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రామంచ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**-రోడ్డు పై నాటు వేసి నిరసన తెలిపిన యువకులు**

**అక్షరవిజేత చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం లోని రామంచ గ్రామానికి చెందిన ధర్మసమాజ్ పార్టీ మండల నాయకుడు పైస రాజ్ కుమార్ అనే యువకుడు రామంచ నుండి ముల్కనూరు రోడ్డు పూర్తి గా ధ్వంసం అయ్యిందని వెంటనే నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.నిరసనగా రోడ్డుపైన వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు.రాజకుమార్ మాట్లాడుతూ కొన్ని ఏళ్ళ నుండి రామంచ ముల్కనూరు రోడ్డు పూర్తి కాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కరీంనగర్ జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి నిత్యం గ్రామం నుండి అనేకమంది ప్రయాణిస్తుంటారని గుంతల మయమైన రోడ్డు ద్వారా ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు కూడా గురై నష్టపోయారని గుర్తు చేశాడు.ప్రస్తుత వర్షాకాలం ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు



పడుతున్నామని ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి



**అక్షరవిజేత చెన్నారావుపేట :** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాష్యమియా, పరికి మధుకర్ అన్నారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామం కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె దవఖాన లో అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం నిర్మించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తుది శ్వాస వరకు దేశం కోసం సేవలందించి, యువత భవిత కోసం తపించే మహా వ్యక్తి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని అన్నారు, అనునిత్యం యువతలో నూతన ఉత్తేజాన్ని నింపుతూ, కలలు కనండి కలలు సహకారం చేయడం కోసం కృషి చేయండి అని యువతకు దిశానిర్దేశాన్ని ఇచ్చినటు వంటి మహా వ్యక్తి అని వారు అన్నారు, వారి ఆశలను కొనసాగిద్దామని వారు యువతకు సూచించారు, ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి ,కే. శివాజీ పి.రమ ఏఎన్ఎం, కలామ్స్ ఫౌండేషన్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, సమ్మెట బిక్షపతి,ఉడుగుల దీక్షిత్, మరియు ఆశ వర్కర్లుడి రాజమణి, ఎన్ లతా, ఎం లతా, సహామిన్, ఐసా, ఈ రూపవతి, తదితరులు పాల్గొన్నారు,

# గ్రామ సమస్యలపై కలెక్టర్ ను కలిసిన

## మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్

**అక్షరవిజేత దుగ్గొండి :** దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామ సమస్యల గురించి వరంగల్ జిల్లా కలెక్టర్ ని కలిసి ని తిమ్మంపేట గ్రామ మాజీ సర్పంచిమోడెం విద్యాసాగర్ గ్రామంలో వికలాంగులై సదరం సర్టిఫికెట్ ఉన్నప్పటికీ పింఛన్ రావడంలేదని తెలిపారు మండల అధికారులకు దరఖాస్తు చేసుకోగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా పింఛన్ రావడంలేదని తెలియజేశారు 2001 సంవత్సరంలో సదరం సర్టిఫికెట్ వచ్చింది ఆ రోజు నుండి నేటి వరకు ఆన్లైన్ చేయకుండా మండల అధికారులు డిఆర్డిఏ అధి కారుల నిర్లక్ష్యంతో ఆ బాధితులకు అన్యాయం జరిగినందున అట్టి అధికారు లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరినమని అన్నారు స్పందించిన కలెక్టర్ సానుకూలంగా స్పందించి బాధితుల వివరాలు సంబం ధించిన అధికారుల ద్వారా తెలుసుకొని బాధితులకు న్యాయం జరిగేలాగా చూస్తానని కలెక్టర్ హామీ ఇచ్చిందని తెలియజేశారు



గ్రామంలో సీజన్ వ్యాధులు ప్రభవిల్లి డెంగ్యూ చికెన్ గునియా లాంటి వ్యాధులు అధికంగా ఉన్నాయని గ్రామ ప్రజలు ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటల్ కి దారులు కడుతున్నారని కావున గ్రామ అధికారుల ద్వారా సంబంధించిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరారు. సర్పంచ్ మోడెం విద్యాసాగర్ తిమ్మంపేట గ్రామానికి చెందిన దండు మొరళి మోహన్, ఎలకంటి స్వామి, దండు రిక్షిత్, గార్లకు సదరం సర్టిఫికెట్ ఉన్నప్పటికీ,2001సంవత్సరం లో సర్టిఫికెట్ ఇవ్వగా మండలములో ధరకాస్తూ చేసుకోగ అధికారులు నిర్లక్ష్యం వహించి ఈ రోజుకి కూడా ఆన్లైన్ లో చేయకపోవడం మండల అధికారులు, డిఆర్డిఎ అధికారుల నిర్లక్ష్యం తొ ఆ బాధితులకు అన్యాయం జరిగినందున అట్టి అధికారులపై చెర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ గారిని కోరడం జరిగింది. గ్రామంలో సీజినల్ వ్యాధులు తీవ్రంగా ప్రభవిల్లి డెంగ్యూ, చికెన్ గున్య లాంటి వ్యాధులు అధికం ఐ ప్రభుత్వ & ప్రయివేట్ హాస్పటల్ కి దారులు కడుతున్నారు కావున గ్రామ అధికారుల ధ్వారా సంబదిత చేర్యలు చేపట్టాలి అని కలెక్టర్ ను కోరడం జరిగింది.అలాగే ప్రతి నెల చివరి శనివారం వికలాంగులకు ప్రత్యేక గ్రి వెన్సెల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషం కానీ ఇప్పటి కైనా ఈ గ్రీవెన్స్ ద్వారా అయిన వీరి సమస్య తీరుతుందా అని కలెక్టర్ గారిని అడుగగా సానుకూలంగా స్పందించి మండల ఎంపీడీఓ గారికి ఫోన్ చేసి రెండు రోజుల్లో అధికారుల ద్వారా బాధితుల వివరాలు ఇవ్వాలి అని చెప్పడం మళ్ళీ బాధితులకు సమస్యను తీర్చుతాను అని సానుకూలంగా స్పందించి భరోసాను ఇచ్చారు.

# మత్స్య సహకార సంఘం అధ్యక్షునిగా పుల్ల గాజుల లింగం ముదిరాజ్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ అధ్యక్షునిగా పులగాజుల లింగం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, కార్యదర్శిలు తాళ్ల నరసింహ, ముదిరాజ్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారిగా అంబటి కృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పొలెమోని లక్ష్మణ్ ముదిరాజ్,పొలమోని రమేష్ ముదిరాజ్, ఢిల్లీ బాలకృష్ణ ముదిరాజ్, ఎక్కల ప్రభాకర్ ముదిరాజ్, తేరటి శ్రవణ్ కుమార్ ముదిరాజ్, జాల పాండు ముదిరాజ్, సలహాదారులు కాకి రాములుముదిరాజ్,ఎడ్ల బాబురావు ముదిరాజ్,సన్నిల వెంకటేష్ ముదిరాజ్, కందాటి సత్తయ్య ముదిరాజ్, రొట్టెల కిష్టయ్యముదిరాజ్, మెరుగు యాదయ్య ముదిరాజ్, కమిటీ సభ్యులు మామిళ్ల రాజుముదిరాజ్, ఎడ్ల రవీందర్ ముదిరాజ్, ఎన్నుకున్నారు .

# ఫర్చున్ స్టేనో అకాడమీలో ఎస్ఎస్సి స్టేనోగ్రఫికి సంబంధించి పూర్తి శిక్షణ

**అక్షరవిజేత మహేశ్వరం :** ఎస్ఎస్సి నుండి విడుదలైన స్టెనోగ్రఫీ నోటిఫికెషన్ వచ్చింది . ప్రస్తుతం ఆ నోటిఫికేషన్కి ప్రిపేర్ అవ్వాలి అనుకునే విద్యార్థులు మరియు ప్రిపేర్ అయినటువంటి వారు అలాగే స్పీడ్ రైటింగ్ ఇంక మెరుగు పరుచుకోవాలి అనుకుంటున్న వాళ్ళు ప్రస్తుతం దిల్సుఖ్నగర్ లోని ఫుర్చూన్ స్టెనో అకాడమీలో పూర్తీ శిక్షణ అదే కాకుండా ఎగ్జామ్ నోటిఫికేషన్ కి సంబంధి పూర్తి అవగాహన ఇవ్వడం జరుగుతుంది ఆసక్తి గల వారికి మంచి అవకాశం ఉంటుంది.




# దొంగతనాలు అరికట్టేందుకే సైకిల్ యాత్ర

**-మహేశ్వరంలో వరుస దొంగతనాలను దృష్టిలో పెట్టుకొని**

**-మహేశ్వరం లో సైకిళ్లపై వీధి వీధికి తిరుగుతున్న పోలీసులు**



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలను దృష్టి పెట్టుకుని మహేశ్వరం పోలీస్ వారు సైకిళ్లపై ప్రతి వీది వీధికి తిరుగుతూ ప్రజలకు మేమున్నామని ధైర్యం ఇస్తూ దొంగతనాల దృశ్య ముందంజు చర్యగా వారు వారి విధిని నిర్వహిస్తూ .. అనుమానాస్పదంగా ఎవరు కనిపించిన మాకు తెలియచేయాలి. అలాగే ప్రజలకు అవగాహన ఇస్తూ జాగ్రత్త చర్యలు చెప్తూ ఇక పై జరగకుండా దొంగతనాలు అర్రికటేల చర్యలు తీసుకుంటు ప్రజలలో కూడా అవేర్నెస్ కలిపిస్తున్న పోలీసులు

# కౌటాల నుండి హైదరాబాద్ కు డీలక్స్ సర్వీస్ ప్రారంభం

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కౌటాల నుండి హైదరాబాద్ కు డీలక్స్ సర్వేస్ ను శనివారం నుండి ప్రారంభించారు. ఈ సర్వీసు ప్రతిరోజు సాయంత్రం ఐదున్నర గంటలకు కౌటాల నుండి ప్రారంభమ వుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. కౌటల మండల పరిసర ప్రాంతంలో ప్రయాణికులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని పేర్కొన్నారు. గతంలో ఉన్న సూపర్ లగ్జరీ సర్వీసు యధాతంగా నడుస్తుం దని, దానిలో ఎలాంటి మార్పు లేదని అన్నారు.



# వర్షం కారణంగా దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేయించిన ఎస్సై నరేష్



అక్షరవిజేత మల్యాల కొండగట్టు : కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్డు అద్వానంగా తయారయ్యాయి మల్యాల క్రాస్ రోడ్డు ప్రధాన రహదారి వెంట రోడ్లో గుంతలు గుంతలుగా ఏర్పడి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు విషయాన్ని గమనించిన ఎస్సై నరేష్ కంకర స్టోన్ డ్రెస్ తెప్పించి గుంతలను పూడ్చి వేయించి మరమ్మత్తులు చేయించారు. రోడ్లు మరమ్మతులు చేయించడం పట్ల స్థానికులు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 43 మందికి 30.000/వేల జరిమానా

అక్షరవిజేత సిద్దిపేట : సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాల లో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 43, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి.శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 43 మందికి 30,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుం దన్నారు.

# బూర్గంపాడు మండల పరిధిలో గోదావరి నది ముంపు ప్రాంతము పరిశీలన

అక్షరవిజేత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మండలంలో గోదావరి ఇప్పటికే సుమారుగా 53 అడుగులు చేరి బూర్గంపాడు, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, మోతే ,గ్రామాలు రాకపోకలు ఇప్పటికే బంధు అయిన విషయం తెలిసిందే ప్రజలు గమనించి ఎవరూ కూడా రోడ్డు దాటే మార్గం చేయకుండా ఉండాలి అదే విధంగా ముంపు గ్రామాల ప్రజలు అందరూ కూడా పునరావాస కేంద్రాల వద్దకి వెళ్ళాలి అని ఇప్పటికే సంబంధిత అధికారులు తెలియజేశారు నిర్లక్ష్యం చేయకుండా అందరు కూడా అప్రమత్తంగా ఉండి పునరావాస కేంద్రాల వద్దకు వెళ్లగలరు గతంలో వరదల సమయంలో



బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలకు సహాయక చర్యలు ఎలాగైతే చేశారో ఇప్పుడు కూడా అందుబాటులో ఉండి మా సహకారం అందింస్తామని తెలియ జేస్తున్నాం...
బి ఆర్ ఎస్ పార్టీ
బూర్గంపాడు (మం)

# ఎల్ ఓ సి కాపీని అందించిన ఎమ్మెల్యే విజయుడు

అక్షరవిజేత వడ్డేపల్లి : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మండలం పరిధిలోని శాంతినగర్ పట్టణానికి చెందిన రఘు గారి ఆపరేషన్ కొరకు 80,000 రూపాయలు ఎల్ఓసి కాపీని హైదరబాద్ అసెంబ్లీకి వెళ్తున్న ఎంఎల్ఏ మార్గమధ్యంలోనే కారు నిలిపి రఘుకు ఆపరేషన్ కొరకు ఎల్ఓసి ఫైల్ పై సంతకం చేసి అందించారు. ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి,పుల్లూరు రఘురెడ్డి,అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.



## జేఎల్ అభ్యర్థులకు కీలక అప్డేట్..

# ఆగస్టు 5 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

మొదటిపేజీ తరువాయి

సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపిక చేసిన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. చెక్‌లిస్ట్‌ను కూడా వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో 1392 జూనియర్ లెక్చరర్ల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022, డిసెంబరు 9న నోటిఫికేషన్ విడుదలచేసిన సంగతి తెలిసిందే. మొత్తం పోస్టులు మల్టీ జోన్-1 పరిధిలో 724 పోస్టులు, మల్టీ జోన్-2 పరిధిలో 668 పోస్టులు ఉన్నాయి. అభ్యర్థుల నుంచి డిసెంబరు 16 నుంచి 2023, జనవరి 6 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించారు. అభ్యర్థులకు సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 3 వరకు పరీక్షలు నిర్వహించారు.

# ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.



అక్షర విజేత సిద్దిపేట : శనివారం రోజు సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ కార్యక్రమంలో పుల్లూరు గ్రామ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత ప్రజలను ఉద్దేశించి సిద్దిపేట ఏసీపీ మధు మట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు



ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈనెల జూలై 1 నుండి భారతదేశ వ్యాప్తంగా నూతన చట్టాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠిన శిక్షలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ టీఎస్ కాప్ అధునాతన యాప్ ద్వారా ఫేషియల్ రికగ్నషన్ సిస్టం ద్వారా అనుమానితుల ఫోటో తీసి చెక్ చేయడం ద్వారా ఎవరైనా పాత నేరస్తులు నేరం చేసి ఉంటే వెంటనే వారి ఫోటో వారి బయోడేటా వారు చేసిన నేరం వివరాలు క్షణంలోనే తెలిసిపోతాయి పాత నేరస్తుల ఫోటోలు తీసి మరియు ఫింగర్ ప్రింట్ ద్వారా చెక్ చేయడం జరిగిందని తెలిపినారు నేనుసైతం అనే కార్యక్రమం ద్వారా గ్రామాలలోని ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పోలీస్ శాఖకు సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన అమాయకులైన ప్రజలను కేసుల నుండి రక్షించవచ్చు, మరియు గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చునని తెలిపారు. 25 మోటార్ సైకిల్ వాహనాల యొక్క పేపర్లు తనిఖీ చేయడం జరిగింది. ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై దాడి చేసి 6000 రూపాయల లిక్కర్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు టొబాకో 3,000 రూపాయల విలువ గలవి సీజ్ చేయడం జరిగింది .లిక్కర్ మరియు గుట్కాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని



తెలిపారు,ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని తెలిపినారు. ఈ రోజు స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులు వాటికి సంబంధించిన పత్రాలు చూపించిన తర్వాత తిరిగి వారి వాహనాలను వారికే అప్పగించడం జరుగుతుందని. గ్రామాలలో ఎవరైనా అనుమాన స్పదంగా తిరుగుతూ తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అని యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మరియు వారి ప్రాంతానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలను రక్షించడానికే తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. ఎలాంటి పరిచయ లేని వారికి ఇల్లు కిరాయి ఇవ్వవద్దని తెలిపినారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన9 వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదు వాట్సప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్ సి ఆర్ పి. పోర్టల్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సైబర్ క్రైమ్ గౌట్ ఇన్ లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ చేయండి తదితర అంశాల గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీను, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, బెజ్జంకి ఎస్ఐ కృష్ణారెడ్డి,రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమాచారంపై స్పందనేది

మొదటిపేజీ తరువాయి

విద్యా,వనరుల కార్యాలయంలో దరఖాస్తు చేసి దాదాపు 50 రోజులు పూర్తయి 60 రోజులు కావస్తున్నా సంబంధిత మండల విద్యాధికారి సమాచారంపై స్పందించడం లేదని తెలిపారు. మండల విద్యాధికారి కార్యాలయానికి రెండు మూడు సార్లు వెళ్లినా కూడా అందుబాటు లేరని,విద్యాధికారి కార్యాలయానికి వెళ్లినా విద్యాధికారి అందుబాటులో ఉండటం లేదని,ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని,ఒక్క సారి ఫోన్ లిఫ్ట్ చేసి మీరు ఇచ్చిన దరఖాస్తు ఇంకా నా వద్దకు రాలేదు,ఆఫీస్ వెళ్ళాక చూస్తా అనే దటవేసే సమాధానం చెప్పుతున్నారని దరఖాస్తు చేసిన వ్యక్తి అన్నారు. మండల విద్యాధికారి సమాచారం ఇవ్వకుండా ఆర్టిఐ చట్టంపట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పై అధికారులు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీర్లు, లిక్కర్ ధరలు భారీగా పెంచబోతున్నారు..! : హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

పెంచబోతున్నట్లు బడ్జెట్ అంచనాలు పరిశీలిస్తే స్పష్టంగా అర్థమవుతుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులు తల దించుకోవాలని విమర్శించారు. 2023-24 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ. 19,884 కోట్ల ఆదాయాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టుకుంటే, 2024-25కు గాను కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25,617 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. అంటే రూ. 5,773 కోట్లు అదనంగా అంచనా వేసుకున్నారు. రూ. 2,760 కోట్లుగా ఉన్న బీర్లపై డ్యూటీని రూ. 3,500 కోట్లకు పెంచారు. లిక్కర్‌పై ఉన్న డ్యూటీని రూ. 11,031 కోట్ల నుంచి రూ. 15,500 కోట్లకు పెంచారు. అంటే బీర్లు, లిక్కర్ ధరలు రాబోయే రోజుల్లో భారీగా పెంచబోతున్నట్లు స్పష్టం చేశారని హరీశ్‌రావు తెలిపారు. 2023-24లో ఉన్న రూ. 14,570 కోట్ల ఎక్సైజ్ వ్యాట్‌ను 2024-25కు గాను రూ. 16,432 కోట్లుగా అంచనా వేశారు. అంటే రూ. 2000 కోట్ల వ్యాట్‌కు సమానమైన మద్యం అమ్మకాలను పెంచబోతున్నట్లు చెప్పారు. బెల్ట్ షాపులు ఎత్తేస్తామని చెప్పి, రూ. 42వేల కోట్ల ఆదాయం తెచ్చుకునే ప్లాన్ చేస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com